ఈనాడు ప్రతిభ
సోమవారం 4 మే 2020 ■ email: help@eenadupratibha.net

# పేషెంట్ జీరో అంటే ఎవరు?

## కరెంట్ అఫైర్స్

### జాతీయం

1. లాక్‌డౌన్ కారణంగా ద్రవ్య లభ్యత తగ్గిన నేపథ్యంలో 2020 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు అన్ని రాష్ట్రాలు కలిసి మార్కెట్ నుంచి ఎంత మొత్తం సేకరించుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతించింది?
1) రూ. 1.20 లక్షల కోట్లు
2) రూ. 2.20 లక్షల కోట్లు
3) రూ. 3.20 లక్షల కోట్లు
4) రూ. 4.20 లక్షల కోట్లు

2. 2019 సెప్టెంబరు 30 వరకు దేశంలోని అగ్రగామి 50 మంది ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదార్లకు చెందిన ఎంత మొత్తం రుణాలను సాంకేతికంగా రద్దు (రైటాఫ్) చేసినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది?
1) రూ. 65,607 కోట్లు 2) రూ. 68,607 కోట్లు
3) రూ. 75,607 కోట్లు 4) రూ. 78,607 కోట్లు

3. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) శ్రీకాంత్ మాధవ్ వైద్య 2) రామ్మోహన్ నాయుడు
3) అరవింద్ ప్రకాష్ రూ 4) కృష్ణకాంత్ పాండే



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

4. కిందివాటిలో సరైనవి.
ఎ) కర్ణాటక మాజీ క్రికెటర్ జె. అరుణ్ కుమార్ అమెరికా క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఎంపికయ్యారు.
బి) 2019లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుంచి అమెరికా క్రికెట్ జట్టుకు వన్డే హోదా లభించింది.
సి) జె.అరుణ్‌కుమార్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేశారు.
డి) అరుణ్ కోచ్‌గా ఉన్న సమయంలో కర్ణాటక జట్టు 2013-14, 2014-15 సీజన్లలో రంజీ, విజయ్ హజారే, ఇరానీ ట్రోఫీలు నెగ్గి అరుదైన 'ట్రిపుల్' ఘనతను సాధించారు.
1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) ఎ, డి మాత్రమే 4) పైవన్నీ

5. కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) ప్రాజెక్టుల్లో ఏ ఐఐటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) అగ్రస్థానంలో ఉంది?
1) ఐఐటీ గౌహతి 2) ఐఐటీ ఖరగ్‌పూర్
3) ఐఐటీ హైదరాబాద్ 4) ఐఐటీ పాలక్కడ్

6. అంగారక గ్రహంపై విహరించేందుకు అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మొదటిసారిగా పంపుతున్న గ్రహాంతర వ్యోమనౌకకు 'ఇన్‌జెన్యుటీ' పేరును ఖరారు చేసింది. ఈ పేరును సూచించిన భారత సంతతి విద్యార్థిని ఎవరు?
1) అస్మితా మజుందార్ 2) వనీజా రుపాణి
3) శ్రావణి మనోహర్ 4) అనితా పాటిల్



వనీజా రుపాణి

సమాధానాలు: 1-3 2-2 3-1 4-4 5-1 6-2

### అంతర్జాతీయం

1. కరోనా వైరస్ కారణంగా అత్యధిక దేశాలు లాక్‌డౌన్ పాటించడంతో ఆయిల్ వినియోగం గణనీయంగా తగ్గడం, సౌదీ అరేబియా-రష్యాల చమురు యుద్ధం తదితర కారణాలతో ఈ ఏడాది జనవరిలో 65 అమెరికన్ డాలర్లు ఉన్న బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 2020 ఏప్రిల్ చివరికి ఎంత మొత్తానికి పడిపోయింది?
1) 49 డాలర్లు 2) 39 డాలర్లు
3) 29 డాలర్లు 4) 19 డాలర్లు

2. చైనాలో కరోనా వైరస్ లీకేజీ కుట్ర జరిగిందంటూ అయిదు దేశాల సంయుక్త ఇంటలిజెన్స్ బృందం 'ఫైవ్ ఐస్' పేరుతో దర్యాప్తు సాగిస్తుంది. ఈ 'ఫైవ్ ఐస్'లోని దేశాలు ఏవి?
1) అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్
2) అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా
3) అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, కెనడా
4) అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా

3. చైనాలోని వుహాన్ సముద్ర జీవుల మార్కెట్‌లో రొయ్యలు విక్రయించే ఓ మహిళ పేరును 'పేషెంట్ జీరో'గా వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. 2019 డిసెంబరు 10న తొలిసారిగా కరోనా వైరస్ లక్షణాలు కనిపించిన ఈ మహిళ ఎవరు?
1) షి జియాంగ్ లీ 2) వీ గ్విక్సియన్
3) లిజియాన్ ఝూ 4) చెన్ లీ జెన్‌లీ

4. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరుగుతున్న కోవిడ్ వ్యాక్సిన్ పరిశోధనల్లో కీలక పాత్ర పోషిస్తున్న భారతీయ మహిళా శాస్త్రవేత్త ఎవరు?



1) అనితా ఖేర్ 2) వీణాశృతి
3) చంద్రాదత్తా 4) కృష్ణ మోహన

5. కింది అంశాల్లో సరైనవి.
ఎ) ప్రపంచ మేధా హక్కుల రక్షణ దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న నిర్వహిస్తారు.
బి) పేటెంట్లు, కాపీరైట్లు, పారిశ్రామిక డిజైన్లు, ట్రేడ్ మార్కులు, భౌగోళిక సూచీలను మేధా హక్కులు (ఐపీఆర్ - ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్)గా పరిగణిస్తారు.
సి) ప్రపంచ మేధా హక్కుల పరిరక్షణ సంస్థ (WIPO - వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ ఆర్గనైజేషన్) మేధా హక్కులకు సాధికార గుర్తింపు ఇస్తోంది. ఇందులో 193 సభ్య దేశాలు ఉన్నాయి.
డి) ప్రపంచవ్యాప్తంగా దాఖలవుతున్న పేటెంట్ దరఖాస్తుల్లో 85.3 శాతం మేర చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా దేశాల నుంచే వస్తున్నాయి. ఏటా విపో వెలువరించే ప్రపంచ నవీకరణ సూచీ (జీఐఐ)లో 2017లో 60వ స్థానంలో ఉన్న భారత్ 2019 నాటికి 52వ స్థానానికి చేరింది.
1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

6. ఏ దేశ ప్రధాన మంత్రి అయిన మైఖేల్ మిషుస్తిన్ తనకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలినట్లు ఏప్రిల్ 30, 2020న స్వయంగా ప్రకటించారు?
1) రష్యా 2) ఇటలీ 3) ఫ్రాన్స్ 4) జర్మనీ

సమాధానాలు: 1-4 2-1 3-2 4-3 5-4 6-1

### ఇతరాలు

1. కింది అంశాల్లో సరైనవి.
ఎ) అత్యవసర పరిస్థితులు తలెత్తితే తట్టుకునేలా ప్రతి దేశానికి మూడు నెలల వినియోగానికి సరిపడా వ్యూహాత్మక ఇంధన నిల్వలు ఉండాలని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) సూచిస్తోంది. కానీ మన దేశంలో కేవలం తొమ్మిది రోజులకు సరిపడా నిల్వలే ఉన్నాయి.
బి) ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం, కర్ణాటకలోని మంగళూరు, పదూర్‌లలో వ్యూహాత్మక ఇంధన నిల్వ కేంద్రాలున్నాయి. వీటి సామర్థ్యం 3.90 కోట్ల బ్యారెళ్లు.
సి) అత్యధికంగా చమురు వినియోగించే అమెరికాకు 73 కోట్ల బ్యారెళ్లు, చైనాకు 55 కోట్ల బ్యారెళ్లు, జపాన్‌కు 52.80 కోట్ల బ్యారెళ్ల నిల్వ సామర్థ్యం ఉంది.
డి) ఒడిశాలోని చాందీఖోల్, కర్ణాటకలోని పదూర్ (రెండో నిల్వ కేంద్రం)లో రూ. 35 వేల కోట్ల వ్యయంతో 65 లక్షల టన్నుల సామర్థ్యంతో వ్యూహాత్మక చమురు నిల్వ కేంద్రాలను కేంద్రం నిర్మిస్తోంది. ఇవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేందుకు అయిదేళ్ల పట్టొచ్చు.
1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

2. కింది అంశాల్లో సరైనవి.
ఎ) కోవిడ్- 19 కారక కరోనా వైరస్ పది కొత్త రకాలుగా మారిందని పశ్చిమ బంగలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో మెడికల్ జీనోమిక్స్ (ఎన్ఐబీజీ) పరిశోధనల్లో వెల్లడైంది.
బి) ప్రస్తుత మహమ్మారికి కారణమైన సార్స్ - కోవ్ - 2 వైరస్ తొలుత 2019 డిసెంబరులో చైనాలోని వుహాన్‌లో కనిపించింది. అనంతరం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఈ క్రమంలో ఈ వైరస్ భిన్న రకాలుగా మారింది.
సి) ప్రస్తుతం ఒ, ఎ2, ఎ2ఎ, ఎ3, బి, బి1 సహా 11 రకాలు ఉన్నాయి. వీటిలో 'ఒ' అనేది చైనాలోని వుహాన్‌లో పుట్టిన మొదటి కరోనా వైరస్ రకం. ఇది అనంతరం కొత్తగా 10 భిన్న రకాలను సృష్టించిందని శాస్త్రవేత్తలు తెలిపారు.
డి) ఎ2ఎ రకం వైరస్ చాలా వేగంగా మానవ ఊపిరితిత్తుల్లోకి ప్రవేశిస్తోందని పరిశోధనల్లో తేలింది.
1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

3. ఆతిథ్య ఫీజు చెల్లించడంలో భారత జాతీయ బాక్సింగ్ సమాఖ్య విఫలమవడంతో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2021 ఆతిథ్య హక్కులను భారత్ కోల్పోయింది. దీంతో ఈ టోర్నీని నిర్వహించే అవకాశాన్ని ఏ దేశం దక్కించుకుంది?
1) సెర్బియా 2) జింబాబ్వే
3) దక్షిణాఫ్రికా 4) ఆస్ట్రేలియా

4. ఒకరోజు వ్యవధిలోనే ముంబయిలో ఇటీవల కన్నుమూసిన బాలీవుడ్ నటులు ఇర్ఫాన్ ఖాన్, రిషికపూర్‌లు ఏ చిత్రంలో కలిసి నటించారు?
1) 102 నాట్ అవుట్ 2) అగ్నిపథ్
3) కపూర్ అండ్ సన్స్ 4) డి - డే

సమాధానాలు: 1-4 2-4 3-1 4-4

### రాష్ట్రీయం

1. లాక్‌డౌన్ నేపథ్యంలో భారత స్థూల దేశీయోత్పత్తి రూ. 203.85 లక్షల కోట్లలో అయిదు శాతం రూ. 10.15 లక్షల కోట్లను 'క్వాంటిటేటివ్ ఈజింగ్' ద్వారా అందుబాటులోకి తెచ్చి, దేశం మాంద్యంలోకి వెళ్లకుండా రక్షించుకోవాలని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు?
1) ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
2) తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు
3) పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్
4) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్

2. కింది అంశాల్లో సరైనవి.
ఎ) దేశంలోనే తొలిసారిగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం 'జగనన్న విద్యా దీవెన'ను 2020 ఏప్రిల్ 28న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ ప్రారంభించారు.
బి) ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దాదాపు 12 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది.
సి) 2019-20 సంవత్సరానికి సంబంధించిన ఫీజులు మొత్తం, 2020 మార్చి 31వ తేది వరకు గత ప్రభుత్వ బకాయిలతో కలిపి ఈ పథకానికి ప్రభుత్వం రూ. 4 వేలకోట్లకు పైగా నిధులు విడుదల చేసింది.
డి) 2020-21 విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని త్రైమాసికానికోసారి చొప్పున నాలుగు త్రైమాసికాల్లో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో ఏ రకమైన ఇబ్బందులు తలెత్తినా టోల్ ఫ్రీ నంబరు 1902ను సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది.
1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ



3. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) గణాంకాల ప్రకారం 2020 ఏప్రిల్ 29 (ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి) నాటికి దేశవ్యాప్తంగా 633.38 టన్నుల వరిధాన్యం సేకరించగా ఎంత మొత్తం ధాన్యాన్ని రైతుల నుంచి కనీస మద్దతు ధరకు సేకరించిన తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. (162.32 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించిన పంజాబ్ అగ్రస్థానంలో ఉంది.)
1) 64.95 లక్షల టన్నులు
2) 74.95 లక్షల టన్నులు
3) 84.95 లక్షల టన్నులు
4) 94.95 లక్షల టన్నులు

4. కొవిడ్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని తిరిగి పట్టాలపై ఎక్కించేందుకు రాష్ట్రంలో 2014-15 నుంచి పెండింగ్‌లో ఉన్న ఎంత మొత్తం ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాల బకాయిలను పూర్తిగా చెల్లించాలని ఏపీ సీఎం నిర్ణయించారు?
1) రూ. 605 కోట్లు
2) రూ. 705 కోట్లు
3) రూ. 805 కోట్లు 4) రూ. 905 కోట్లు

సమాధానాలు: 1-2 2-4 3-1 4-4